# మానవుడిలో దానవుడు




చిట్టా రెడ్డి
సూర్యకుమారి

పండిన తలం జ్ఞానాన్ని కలిగిస్తుంది.

అనుభవం నేర్పిన పాఠాలు నేర్చుకొనే లోపల వార్ధక్యం వచ్చేస్తుంది. యౌవనంలో ప్రాణాలు ఒడ్డి నాయకుడి పదవి గెలుచుకొన్న దుష్ప్రముసలితనంలో ఏ బంధమూ లేక తన గుంపునుండి దూరం చేయబడి ఒంటరిగా సంఘబలానికి, స్థానబలానికి దూరమై, జాలిగా ఎటో చూస్తున్నట్లుంటుంది ప్రతి జీవికి వార్ధక్యంలో.

ఒంటరిగా గదిలో కూర్చుని ఆరిన పైపుని మరల ముట్టించుకోక ఆలోచనలో ఉన్న రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ మూర్తిగారి తలపులు కింద వాటా వారి బాబిగాడి ఏడుపుతో వాడి వైపు మళ్లాయి. చూడగానే ముద్దు చేయాలనిపించే బాబి ఏడుపు మనస్సుని చివుక్కుమనిపించింది. కోతి నుండి వచ్చిన మానవుడిలో జంతుబుద్ధి అంతర్గతంగా ఇమిడిపోయి అప్పుడప్పుడు బయట పడుతుంది.

రెండేళ్లు నిండని బాబిగాడి చుట్టూ వాడి బాబాయిలూ, మామలూ చేరి ముద్దు చేసే రూపంలో హింసించుతూ ఆనందిస్తుంటారు.

భార్యమీద ఆంక్షలు విధించి మరబొమ్మలా తిప్పుకొనే మగవాడిలో, ఆడుకొనే పిల్లలకు మంచి దుస్తులు వేసి అవి పాడు చేసుకొన్నందుకు వారిని కొట్టే తల్లిలో దానవత్వం పైకి కనిపిస్తూనే ఉంటుంది. బాబి ఏడుపు ఇంకా వినిపిస్తూనే ఉంది.

పడక కుర్చీలో నుండి లేచి ముందు వరండాలోకి వచ్చారు మూర్తిగారు. ఎదురింటి సోమయ్యను ఇద్దరు పనివాళ్లు మేడమెట్లు దింపుతున్నారు. హాస్పిటల్‌కి కాబోలు తీసుకువెళ్లుతున్నారు. అతని అవస్థ చూస్తే జాలిగానే ఉంది. కింద వాటా అద్దెకిచ్చాడు ఆయన. గుండె జబ్బుతో బాధ పడుతూ పైకి, క్రిందికి దిగలేక క్రిందివారిని పై వాటాలోకి మారమన్నా మారక, ఇంటి యజమాని బాధ చూస్తూకూడా ఖాళీ చేయక తంటాలు పెడుతున్నాడా దానవుడు.

బెజవాడ రైవస్ కాలువలా వస్తూ ఉంది పనిమనిషి ధనం. పై గదిలో పిల్లి ఆఫీసర్ దిగిన దగ్గరినుండి దాని అవతారమే మారింది. అతణ్ణి ఎలా హెచ్చరించటం?

చేసిన తప్పులు అలా చేతితో తుడిచి వేయగలిగితే వృద్ధాప్యంలో ఈ క్షోభ ఉండదు కదా!

ధనం ఉరువులు కదిలించే తీరు చూస్తే దాదాపు ముప్పై ఏళ్ల కింద




మరుగు పడిన నరసాయి జ్ఞాపకం వచ్చింది మూర్తిగారికి.

ట్రెయినింగ్ అవుతున్న రోజుల్లో హోటల్లో భోజనం చేయలేక రావ్ ఇంటికి తరుచు వెళుతూండేవాడు మూర్తి. రావ్ జూనియర్ ఆఫీసరైనా చిన్న బంగళా, జవాన్లు ఉండేవాళ్ళు. వంటకు నరసాయిని తెచ్చారు జవాన్లు. వంటకు కుదిరి ఇంటి చాకిరి తన మీద వేసుకొన్నట్లు రావ్ బరువు బాధ్యతలు ఇష్టంగా స్వీకరించింది.

సులభంగా లభిస్తున్న క్షణిక సౌఖ్య ప్రలోభానికి లొంగిపోయాడు రావ్.

మకుటం లేని రాణిలా వెలిగింది నరసాయి! ఒక శుభ సాయంకాలం పెద్ద కళ్లమ్మాయి ఫోటో చూపించి వేల సంఖ్యలతో రాబోతున్న భార్య అని చెప్పి మంచి విందు చేశాడు రావ్.

నరసాయి మేనమామతో మంతనాలాడి భయస్థుడైన రావ్ ఎదుట కళ్ళు వత్తుకొంది. రాబోయే కట్నంతో తీర్చ వచ్చనే ధీమాతో అక్కడ, ఇక్కడ రెండు వేలు కూర్చి నరసాయి ఇచ్చిన సౌఖ్యానికి ధర కట్టి ఇచ్చాడు. నరసాయి మామ ఆశ పెరిగింది. బంగారు బాతుని వదులుకో కూడదనుకొన్నాడు.

"బాబూ, నా గతేంటి? నేను చెడి పోయానని మా కులపు వాళ్ళకి తెలిసింది. నన్ను రానీయరు. ఎట్లా! ?" అంటూ చిర్రుమని పైటచెంగుతో చీదింది నరసాయి.

పళ్ళు ఎత్తు. మెల్లకన్ను. నరసాయి కొత్తగా కనుపించింది. ఛీత్కారం చేసింది మనస్సు.

"ఇంకెంత కావాలి?" అన్నాడు.

"దేవుడిలాటోరు. మీ పాదాల దగ్గర పడుంటాను" అంది.

కొవ్వుముద్దల ఎత్తు పళ్లాల మెత్తదనం మరిచిపోయిన అతని శరీరం జలదరించింది. అతను తిరస్కరించిన ఫలితంగా ఇద్దరు ముగ్గురు తాగుబోతులు కర్రలు పట్టుకొని ఇంటిముందు తిరిగారు.

ఆ సాయంకాలం టెన్నిస్ కోర్టులో కలుసుకొని మూర్తితో తన బాధ చెప్పుకొంటూ, "కాబోయే మామగారికి తెలిస్తే నా పరువు ఏమి కాను!" అంటూ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు రావ్.

ఎలా ఉన్నా, పెళ్లికొడుకు ఇండియాలో చెల్లుతాడు. చదువు, సంస్కారం ఉన్న ఆ ఉన్నతోద్యోగిని అర్ధరాత్రి ఆ ఊరి నుండి దాటించాడు మూర్తి. నరసాయి దురాశకు పోయి చేతికి వచ్చిన డబ్బును పడకమీద ఉంచింది. పోతూ పోతూ ఆ నోట్లకట్టను జేబులో పెట్టేసుకొన్నాడు రావ్!



వరాహస్వామి

ఫోటో—కె. వి. ఎస్. ఆచార్య ( వాల్తేరు )

పొద్దున్నే లేచిన నరసాయి ముఖం ఎలా ఉంటుందో ననుకొన్నాడు మూర్తి.

ఎక్కడో ఉన్న కాస్త మరక చూసి కంచాన్ని విసిరి వేసే తన తోడి ఆఫీసర్ను, స్నేహితులు కొంతమంది ఆకారం, రంగు ఏదైనా లెక్కచేయక బజారు ఆడదాన్ని కౌగిటిలోకి చేర్చుకొనే విధం చూసి ఆ శుభ్రత, ఆచారాలు ఎక్కడ దాక్కొన్నాయా అనుకొంటూ విస్తుపోయేవాడు. ఇతరుల బలహీనతలను చూసి అసహ్యించుకొన్నాడు. కాని, తన లోని దానవుణ్ణి అణచలేకపోయాడు.

పెళ్లికొడుకైన రావ్ చూపులు పెళ్లికూతురిని దాటి పోతున్నాయి పలుమార్లు. అతని చూపు ఆగిన చోట చూశాడు మూర్తి. ఓ కన్నెపిల్ల పరిసరాలను మరిచి పెళ్లి వేడుకలను చూస్తూ తన్మయత్వం చెందుతున్నది. తననూ ఆకట్టుకొన్న ఆ కన్య లావణ్య. ఆమె నమ్మిన వాడికి రెండు చేతులా అనురాగాన్ని అందిస్తుందని అనుకొన్నాడు. లావణ్య పేరు కంటే మధురమైనది. అతి మధురం ఆమె మనస్సు! లావణ్యను భార్యగా పొందిన మూర్తి మరో స్త్రీని చూడలేదు. కాని, లావణ్యకు న్యాయం జరగలేదు.

కోరి పెళ్లి చేసుకొంటున్న మూర్తికి అన్ని వేడుకలు సకల మర్యాదలతో జరిపి లావణ్యను అత్తవారి ఇంటికి పంపాడు, తల్లి లేని లావణ్యకు అన్నీ తానే అయి పెంచిన తండ్రి. పెళ్లిఖర్చులతో తల దాచుకోనున్న ఇల్లుకూడా ఖర్చయిపోయింది.

తన సర్వస్వము తండ్రి అని తలచిన లావణ్య అంతకంటే ఎక్కువగా భర్తను ప్రేమించసాగింది. ఏ తోడు, నీడ లేక ఒంటరిగా ఉన్న తండ్రిని తలుచుకొని కన్నీరు పెట్టుకొనేది.

భర్త అనురాగాన్ని పంచుకొంటూ అతని హృదయంపై వాలిన ఆమె హృదయం బరువనిపించేది.

"ఆ కళ్లలో దిగులు దేనికి?" అని లాలించినప్పుడు, "మా నాన్న జ్ఞాపకానికి వస్తున్నారు. ఎలా ఉన్నారో?" అనేది.

మూర్తి మనస్సు చివుక్కుమనేది.

తన సమక్షంలో కూడా తండ్రిని మరిచి పోలేదే అనుకొంటూ, "అయితే మీ నాన్న దగ్గరకు వెళ్లి ఉండరాదూ?" అనేవాడు.

ప్రేమించటమే తెలిసిన ఆమె మృదువుగా నవ్వుతూ, "ఒక్కసారి పంపరూ?" అనేది.

"అవు లేదు. కావాలంటే ఒక్క దానివే వెళ్ళు." విసురుగా వెళ్లిపోయే వాడు.

మరికొన్ని రోజులు పోయాక మళ్లీ నాన్న స్మరణ మొదలుపెట్టేది.

"నన్నెందుకు కట్టుకొన్నావు? మీ నాన్న దగ్గరే ఉండిపోలేకపోయావూ!" అని చీదరించుకొన్నా, మరికాస్త దగ్గరగా


## వైద్య సలహా-
## ముఖ్యముగా ఆంధ్రులకు


ఆంధ్రప్రాంతంలోని ప్రజ లనేకమంది అక్కడ డాక్టర్లకు సాధ్యముకాని వ్యాధుల (గుండెజబ్బు, పుట్టు కురుపు, క్షయ, వరిబీజము, బుడ్డ, మెదడు జబ్బులు, ఒంటి కణత నొప్పి, ఉబ్బసము, పరిణామశూల, మూల శంక, వ్రణము, కంటి జబ్బులు, ఇంకా ఇతర భయంకర వ్యాధులు, స్త్రీలకు యుండే గర్భ వ్యాధులు వగైరా ) నివారణకై మదరాసులోని వైద్య — శస్త్ర ప్రవీణులను (**Specialist Physicians and Surgeons**) ప్రైవేటుగా సంప్రదించి నివారణకు మదరాసుకు వచ్చి అనేక యిక్కట్లకు గురి అవుచున్నారు. అట్టి వారికి ఇప్పుడు మంచి అవకాశము. ప్రాంత మన్యమైనదనీ, తమిళ భాష, ఇంగ్లీషు భాష తెలియదనీ భయపడ నక్కరలేదు. ఏలాంటి మోసాలకూ గురి కాకుండ తమ వ్యాధులను వైద్య మూలముగ గాని, ఆపరేషను మూలముగ గాని నివారణ గావించుటకు నా సెంటరులో తగు ఏర్పాట్లు చేయబడును. వివరములకు తపాలాఖర్చు నిమిత్తము రూ. 1/– మనియార్డరుచేసి మీ వ్యాధి వివరములు ఈ క్రింది విలాసమునకు వ్రాయండి.

**Dr. G. R. S. RAO,**
**Rao's Medical Assistance Centre,**
**87, T. K. Mudali Street, Choolai,**
**MADRAS-7.**

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
**లోధ్ర**
గర్భపోషణకు.
సుఖప్రసవమునకు
**గర్భరక్షక**
**వేవిళ్ళకు, మలబదకమునకు**
**మాధీఫల రసాయనం**
ప్రసవానంతరం బలమునకు
**క్షీరవృద్ధికి**
**సౌభాగ్యశొంఠి**
**68 సంవత్సరములకు పైగా**
**ప్రసిద్ధినొందిన ఔషధములు**
**కేసరి కుటీరం ప్రైవేట్ లి.,**
మద్రాసు-14
ఏజంట్లు : సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్
**విజయవాడ.**

SWASTIK

స్వచ్ఛమైన అమర్‌కోస్ గ్లూకోజ్
పౌడరునే వాడండి
హుషారుగా ఉండండి





చక్కెరకు బదులుగా శక్తినిచ్చే
అమర్‌కోస్‌నే వాడండి.

అమర్‌కోస్ అనేది
రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు

అమర్ శోభ
పోస్టు బాక్సు 518 మద్రాసు-3.
పోస్టు బాక్సు 16460
బొంబాయి-16.

జలుబు, తలనొప్పి మొదలైనవాటికి
మా జామ్‌మా నూనె-రబ్-ఇన్‌హేలర్‌నే వాడండి.

దగ్గు యొక్క 4 స్థానములనూ
ఎదుర్కొంటుంది.




గ్లైకోడిన్
నాలుగు విధాలుగా దగ్గు నుండి పూర్తిగా
ఉపశమనాన్ని కలిగించే ఒకే మందు

దగ్గునుండి పూర్తిగా ఉపశమనాన్ని కలిగించుటలో
గ్లైకోడిన్‌లా ఏమందూ పనిచేయదు. * త్వరగా
పనిచేసేది * రుచిగా వుండేది * ఆదా అయినది.
భారతదేశంలో దగ్గుకు ఇంటింటా వాడే
అతి నమ్మకమైన మందు

Alembic

everest/365b/ACW Tel

జరిగి, "అదేలాగ! నేను కొడుకునైతే బాగుండేది. మా నాన్న నా దగ్గరే ఉండిపోయేవారు" అనేది.

అది మొగాడైతే నాకు దానిలాంటి భార్య దొరికేదా అని చిటపట లాడిపోయేవాడు.

వినుక్కొనేవాడు అకారణంగా.

'మీ నాన్నను తెచ్చి పెట్టుకో.' నాలుక చివర ఉన్న ఆ మాటను ఉపసంహరించుకొనేవాడు నిజంగానే ఆ ముసలివాణ్ణి తెచ్చేస్తుందని.

తనను అనాదరిస్తే తను బ్రతకగలదా?

ఒకసారి కాంపులో అయిదు రోజులు ఉండిపోయాడు. కారు కంటే వేగమైన మనస్సుతో వచ్చి లావణ్య ఒడిలో వాలుదామనుకొన్న మూర్తిని తాళం వేసిన ఇల్లు వెక్కిరించింది. తండ్రికి జబ్బుగా ఉందని ఉత్తరం రాగా వెళ్లిందని తెలుసుకొన్నా కోపం ఆగలేదు.

"మరి నీవు ఇంటికి రానవసరం లే"దని ఉత్తరం వ్రాసి ఇంటికి తాళం వేసుకొని తాళాలు జేబులో వేసుకొని మళ్లీ వెంటనే కాంపుకి వెళ్లిపోయాడు.

కాంపునుండి తిరిగి వచ్చేసరికి తన కొరకు ఎదురుచూస్తున్న లావణ్య కనుపించింది.

నిరీక్షణలో అలసిన ఆమె కళ్లలోకి చూస్తూ చెంపమీద ఛెళ్లు మనిపించాడు. పడబోయి నిలదొక్కుకుంది. నిస్సహాయంగా తన వైపే చూస్తూ ఉంటే జాలితోకూడిన కోపంతో మళ్లీ చెయ్యి ఎత్తాడు.

"కొట్టకండీ!" అంటూ ఒక్క ఉదుటున వచ్చి హృదయానికి అంటుకొనిపోయింది.

ఆ రాత్రి అతని పక్కలో చేరిన లావణ్యతో, "నీకు నేను అక్కరలేదుగా! ఎందుకొచ్చావు?" అన్నాడు.

"నాన్నని చూడకుండా జీవించగలనేమోగాని, మీకు దూరం అయి బ్రతకలేనండీ!" అంది.

రోజులు గడుస్తున్నాయి. లావణ్య మరి నాన్న సంగతి ఎత్తకపోవటం ఆశ్చర్యం, సంతోషం కలిగించాయి మూర్తికి. ఆఫీసునుంచి అనుకోకుండా ఓ రోజు తొందరగా వచ్చాడు. ఇంట్లో లావణ్య లేదు. మరి కాస్సేపటికి పెరటి వాకిలిగుండా పరుగున వస్తున్న లావణ్యను చూశాడు.

చకితుడైన మూర్తి తాను అప్పుడే వచ్చినట్లు నటించాడు.

గాభరాను కప్పిపుచ్చుకొంటూ నవ్వింది.

లావణ్య ఎందు కలా ప్రవర్తించింది? కారణం అడిగి ఆమెతో అబద్ధం

పలికించటం ఇష్టంలేక ఊరుకొన్నాడు.

మరి నాలుగు రోజులు పోయాక క్యాంపునని వెళ్లిన తను తిరిగి వచ్చేశాడు.

[illegible] కునికిపాట్లు పడుతున్నాడు. ఇంట్లో లావణ్య లేదు. ఆమె కోసం ఇల్లంతా చూస్తున్న అతని వెనక వచ్చిన ఆర్డర్లీ, "సార్! అమ్మగారు కొన్ని రోజులుగా ఒంటరిగా వెళ్లి ఎవ్వరితోనో మాట్లాడి..." అని వీపుమీద లాఠీకర్ర పడగా ఊరుకొన్నాడు.

పైటచెంగు భుజాల మీదుగా కప్పుకుని, ఓ సందు నుంచి గబగబా వచ్చి జట్కాబండి ఎక్కుతున్నది లావణ్య. సర్రుమంటూ ఆగిన కారువైపు అదిరి పడి, 'మీరా?!' అన్నట్టు చూసింది. లావణ్య శరీరపు వణుకు స్పష్టంగా తెలుస్తున్నది. ఆరిన పెదాలు. నుదుటి మీద స్వేదబిందువులు. చేతిలోని కారియర్ కింద పడిపోయింది. ఆమె కళ్లలోని ఆ భయం, ఒకనాడు హంటింగ్‌లో ఒక జింకను కాల్చినప్పుడు ప్రాణాలు వదులుతున్న దాని కళ్లలోని బాధను, భయాన్ని గుర్తుకు తెచ్చింది. మూర్తి మరి వేటాడలేదు. ఆ జింక కళ్లలోని వేదన లావణ్య కన్నుల్లో కనిపించగా అతని హృదయం మూలిగింది.

"లావణ్యా!" అంటూ చేతులు చాచాడు. అతని చేతుల్లో తెలివి తప్పి పడిపోయింది.

కూతురుకు దూరం అయిన దిగులుతో ఆర్థికంగా చితికిపోయిన లావణ్య తండ్రి ఆరోగ్యం దెబ్బ తింది. కూతుర్ని చూద్దామన్న ఆరాటంతో ఆ ఊరికి వచ్చేశాడు. ఆస్పత్రికి దగ్గరగా ఒక చిన్న ఇంటిలో ఉంటున్నాడు. తండ్రికి భోజనం పంపుతూ, వీలున్నప్పుడల్లా దొంగతనంగా వెళ్లి వస్తూ ఉండేది. భర్తకు తెలిస్తే ఈ అవకాశంకూడా పోతుందని చాటుగా వచ్చేది.

మామగారిని తన ఇంట్లో వచ్చి ఉండమన్నాడు మూర్తి. కాని, ఆ అభిమాని నిరాకరించాడు.

లావణ్యలోని బెరుకుతనం పోగొట్ట లేకపోయాడు మూర్తి.


లావణ్య నిండు గర్భాన్ని నిమురుతూ, "నా కెవరి నిస్తావు?" అంటే, "మీకు కొడుకుని ఇవ్వాలని ఉంది" అనేది.

"కాదు. నీ లాంటి కూతురు కావాలి" అనేవాడు.

"వద్దండీ. కొడుకైతే తండ్రికి సుఖం! మీ వృద్ధాప్యంలో వాడి దగ్గర ఉండవచ్చు!"

"వాడి దగ్గరా వద్దు. నీ దగ్గరే ఉంటాను" అంటూ ఆమె హృదయంలో ముఖం దాచుకొనేవాడు.


తెలుగు-ఆంగ్ల భాషా బోధిని




3 నెలలలో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషు చదవటం, వ్రాయటం, మాట్లాడటం, అతి సులభంగా నేర్చుకొనవచ్చును. వెల రు.6-25
* తెలుగు-హిందీ బోధిని రు.4-00లు.
* 200 అనుభవ వర్తక రహస్యములు
కుట్టుపని స్వయంబోధిని రు.5-00 (రు.5-50)
(ప్రాచీన కొక్కోకము (పటములతో) రు.3-25
KASTHURI AGENCY,
No. 34, P.K.G. Street 1st Lane, Madras-1

జీవన సుఖం అనుభవించండి






ప్రపంచ మంతటా జీవన సాఫల్యం యొక్క రహస్యం తెలుసు కున్నారు. మీరు కూడా మీ జీవితాన్ని సఫలం చేయండి ఒకాసా సహాయంతో. ఆరోగ్యం పుష్టి మరియు జీవితంలో సర్వసౌఖ్యాలకు ఒకాసా పురుషులకు వేరుగా, స్త్రీలకు వేరుగా లభిస్తుంది. ఒకాసా ఆధునిక టానిక్ ఆరోగ్యం బిళ్ళలు మీ జీవితానికి సంపూర్ణ వికాసం కలిగిస్తాయి.
ఒకాసా-హార్మో-ఫార్మా లి. లండన్-బెరిన్ ఉత్పత్తి
ప్రముఖ కెమిస్టు లందరి వద్ద దొరుకుతాయి లేక మాకు వ్రాయండి:
OKASA CO. PVT. LTD., 12, Gunbow Street, P. O. Box No. 396, Bombay-1.


సరసమైన
ధరకి వస్త్రాలు?

ట్విన్ టస్కర్
డ్రిల్ లు-పాప్లిన్ లు-గాబర్డీన్ లు
టస్సూర్ లు మొదలైనవి

మధుర మిల్స్
మధురై, దక్షిణ ఇండియా
Bensons-1841 A-TEL

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

ఇప్పుడు
ఒక కొత్త
ప్యాక్‌లో




OBM: 2203 TEL

# ధ్వనిధర్మం

'కొక్కరొకో!'—అంటూ
కోడి గొంతు విప్పిందెందుకు ?
విధ్యుక్త ధర్మ నిర్వహణకై
ఉద్యమించుట సరియని—

గుబురులో దాగిన
కోయిల గొంతుమాటేమిటి ?
ఏమనక నిట్టూరుస్తూ
ఆమనిని వృథా సేయకుమని—

గల గల సాగుతూ 'కృష్ణా'
జలాలు చెప్పిందేమిటి!?
దండిగా వినియోగపడ నిందు
గుండె వైపు మా పరుగనీ....

—రామశేషయ్య

మూర్తి మాతృమూర్తి లావణ్య దగ్గరకు వెళ్లినప్పుడు పాపని చూపిస్తూ, "మీ కోరిక!" అంది అతి మృదువుగా నవ్వుతూ.

ఎర్రటి పాయిని చూస్తూనే అతనిలో ఏదో చైతన్యం కలిగి, "చైతన్య!" అంటూ పాపాయి చెయ్యి పట్టుకొన్నాడు. పితృప్రేమ పొంగి పొర్లింది.

• • •

"డాడీ! డా. . . డీ!"

మసుప్తిలోనుండి బయటపడిన మూర్తిగారి కళ్లెదుట చైతన్య సంతోషంగా నవ్వుతూ ఉంది.

"అమ్మా!" అంటూ దగ్గరకు తీసుకొన్నాడు. నుదుటిమీద ముద్దు పెట్టుకొని, "ఏమమ్మా! సర్‌ప్రైజ్ ఇద్దామనుకొన్నావా డాడీకి? !" అంటూ అల్లుడికోసం చూశారు.

"మీ డాక్టరు రాలేదు, డాడీ! ఎమ్. ఎస్. ఎక్జామ్‌కి వెళ్లారు, టిఫిన్ కారియర్ అడుగున తాంబూలం పెట్టుకొని! నేను ఇటు మీ దగ్గరకు వచ్చేశా!" అంటూ ఉన్న చైతన్య నవ్వులో లావణ్య కనపడింది హాయిగా నవ్వుతూ.

చైతన్య గొప్పది. చదువు ఉంది. తన కిష్టమైనది చేసి తీరుతుంది. ఏమైనా అంటే, "వ్యక్తి స్వాతంత్ర్యం" అంటుంది. "అయామ్ ట్వెంటీవన్. ఏది చేయవచ్చో, చేయకూడదో నాకు తెలుసు!" అంటుంది.

డాడీని ప్రయాణానికి తయారు చేసింది. చిన్న పిల్లవాడిలా వెంట పెట్టుకొని ట్రెయిన్ ఎక్కించింది. రిజర్వుడ సీటులో పడక వేసింది. దుప్పటి కప్పి పడుకోపెట్టింది.

చైతన్య ఉన్నట్టుండి కిలకిలా నవ్వింది భర్తను తలుచుకొని. "డాడీ! మొదటిసారి ఎక్జామినర్ వేసిన ప్రశ్నకు ఈ సారి జవాబు తీసుకొని వెళ్లారు" అంది.

మూర్తిగారు కళ్లజోడు గుండా కూతురి వైపు చూశారు అర్థంగాక.

"ఎమ్. ఎస్. పరీక్షలో మొదటి ప్రశ్న, డాడీ! 'డాక్టర్! మీకు ఎమ్. ఎస్. డిగ్రీ వస్తే ప్రమోషన్ వస్తుంది. జీతం పెరుగుతుంది. పెరిగిన జీతం సంవత్సరానికి ఎంత? ఎ. . . ఎన్ని వేలు?' జవాబు— అన్ని వేల రూపాయలను బంగారంగా మార్చి తాంబూలంతో సహా సమర్పయామి!"

కూతురి కొంటెతనానికి నవ్వుకొన్నా, హృదయం 'లావణ్యా! లావణ్యా!' అంటూనే ఉంది.

తన వైపే దీర్ఘంగా చూస్తున్న డాడీ తల దగ్గర కూర్చుని ధాతీ మీద ఉన్న వెంట్రుకలతో ఆడుతూ, "డాడీ! అలా ఉన్నారేం?" అంది చైతన్య.

"లావణ్య గుర్తుకు వచ్చింది."

"డాడీ! మనిద్దరం ఇక్కడ ఉన్నట్లే పైన అమ్మ, తాతయ్య ఒక్క దగ్గరే ఉంటారు!" అంటూ తండ్రి కళ్ళ తడిని అద్దింది.

'లావణ్యా! కూతురుకు తండ్రి మీద ఇంత మమత ఉంటుందని అప్పుడు తెలుసుకోలేక పోయాను' అని అనుకొంటూ కళ్లు మూసుకొన్నారు మూర్తిగారు.